# మామిడి టెంక

కప్పగంతుల మల్లికార్జునరావు





'నీ పేరేంటి' అతనామెను దగ్గరికి తీసుకొంటూ అడిగాడు.

.....

'పోనీ ఊరు?'

......

'యింత అందగత్తెవు – యిక్కడికెల్లా వచ్చావ్?

.....

'పెళ్లి చేసుకుంటాను. నాతో వస్తావా?'

"నీకు బోలెండత పచ్చింది. మా ఊరికి రారాజుని, నిన్ను ప్రేమగా చూచుకొంటాను. కావాలంటే నేనె లాంటి వాడినో మా వూళ్లో విచా. రించుకో. నా పేరు రంగారావు. మా ఊరు...

ఆమె చటుక్కున తల ఎత్తి ఆశగా అతనివైపు పరీక్షగా చూచింది. కళ్ళు మూసుకుని తల అడ్డంగా వూపింది. 'రంగ◆ రంగ' అంటూ మనసులో గొణుక్కుంది.

'రంగడెవరు' ప్రేమించాడా? వంచిం చడా?

'మాటలొద్దు. వచ్చిన పని కానియ్' ఆమె కరుకుగా అని లైటార్పేసింది.

ఇంతలో హాల్లో నుంచి సైరన్‌లా సన్నాసిగాడి హెచ్చరిక విన్పించింది.

'వాక్కా వాక్కా... రైడింగే అంతా పారిపోండి'

అతనామెను వెనక్కి నెట్టి వదిలించు కొన్నాడు. బట్టలేసుకొని బయట పడ డానికి హడావుడి పడ్తున్నాడు. ఆమె అతడి చెయ్యి పట్టుకొంది.

'నీ పెళ్ళాన్ని పోలీసులకి చెప్పు నీతో వచ్చేస్తాను'

'పెళ్ళానివా? నువ్వు! ఛీ...

"ఏంట్రా ఛీ?' ఆమె అతడి చొక్కా పట్టుకొంది.

'అద్దంలో నీ మొహం చూచుకో. ఎండిపోయిన మామిడి టెంకలా... చేసుకోక చేసుకోక నిన్నే పెళ్ళి చేసు కోవాలా గా'

ఆమె పులిలా అతని మీదకి దూకి ఆ చెంప యీ చెంపా బడబడా వాయించింది.

'దగుల్బాజీ వెధవల్లారా. చావండిరా. బతుకున్నామనుకుంటూ మిమ్మల్ని మీరే మోసం చేసుకొంటూ చావండిరా' ఆమె అతడిని గది నించి బయటికి నెట్టింది.

అప్పటికే కలుగులోంచి బయటికొచ్చే ఎలుకల్లా, గదుల్లోంచి బయట పడ్డ పేసెంజర్లని పొంచి వున్న పిల్లుల్లాంటి పోలీసులు పట్టేసారు.

'ఎద్దు పంతులు, వోర్నింగన్నా వేకుండా యా రైడింగ్ ఏంటి! కట్ట మర్లని పట్టుకోవడం ఏంటి? రత్తమ్మ కంపెనీ అంటే ఏంటనుకున్నావ్? వదిలెయ్ ఆళ్లని'

పొట్లకాయకి పోలీసు డ్రస్ తొడిగి నట్లుండాడు హెడ్ పంతులు. అతడు కానీ, పోలీసులు కాని రత్తమ్మ మా వాళ్లకు దాసులు. వాళ్లనామె పెంపుడు కోతుల్లా ఆడిస్తుంది. కుక్కల్లా శాసిస్తుంది.

అటువంటిది యివ్వాడు పంతులు ఆటంబాంబులా పేలేడు.

'షటప్పే ఓనరమ్మా. యిది అల్లాటప్పా రైడింగ్ కాదు. నిన్ను కూడా అరెస్ట్ చేస్తున్నా పదు స్టేషన్‌కి'

యిద్దరూ పోలీసులు రత్తమ్మను గుంజి బయటికి నడిపించారు.

మరో నిముషంలో రక రకాల అలంకరణల్లో వున్న పిండి బొమ్మలు బయటి కొచ్చారు. పోలీసులు ఎవ్వడు రైడింగ్ చేసినా పాసెంజర్స్‌ని పట్టుకోరు. ఓనరమ్మను తాకరు. పట్టుకొన్నా, పెనాల్టీలు వేసినా హింసించినా ఆ పిండి బొమ్మల్లే.

యివ్వాడు పంతులు తమనేం చేస్తాడో?

అప్పడెవరో పోలీస్ ఆఫీసర్ హుందాగా అక్కడికొచ్చాడు.

'సోదరీ మణులారా యీ రాత్రికి మీరిక్కడే స్వేచ్ఛగా వుంటారు. మీ ఓనరమ్మని, బ్రోకర్లని అందరినీ బంధించాం. మీకు వారి భయంలేదు. అయినా మీ భద్రత కోసం పోలీసులు కాపలాగా వుంటారు. అలా యీ వృత్తి నుంచి మనస్ఫూర్తిగా బయటకు వచ్చిన వారికి మేము ఆహ్వానం పలుకుతాం. సంపూర్ణ రక్షణ కల్పిస్తాం. మీరు కోరుకున్న విధంగా ఉపాధి కల్పిస్తాము. మీరు పెళ్ళి చేసుకోవాలనుకొంటే జరిపిస్తాం.' కనుక బాగా ఆలోచించుకొని రేపు పది గంటలకు మీ నిర్ణయాన్ని తెలుపండి.

అతను వెళ్ళిపోయాడు.

'ఎద్దు బాబు. ఎవరతను? ఆమె ధైర్యం చేసి పంతుల్ని అడిగింది.

'కొత్తగా వచ్చిన ఎఎస్‌పి బాబు. సర్కిల్ కన్నా పెద్ద. పేరు పాండురంగారావు. ఏం? బాగున్నాడా?'

ఆ జోక్‌కి పిండి బొమ్మలు నవ్వేయి.

కానీ ఆమె సీరియస్‌గా ఆలోచించసాగింది. ఆలోచిస్తుంటే ఏవేవో గుర్తులు....

......................

ఆమె పేరు చిన్నప్పుడు గౌరి. తలితండ్రులకు తొలి సంతానం.

తింటానికి లోటు లేని కుటుంబం. గౌరి గర్భంలో వున్నప్పడే ఆమె తల్లి నెలకు నాలుగు సినిమాలను భర్తతో కల్సి చూచేది. అన్నీ ప్రేమ సినిమాలే.

ఆ ప్రభావం గౌరిపైన వున్నట్లుంది. పుట్టిన దగ్గర్నుంచి ఆమెకు సినిమాల పిచ్చి.

సినిమాలు చూచి చూచి వాటిల్లో హీరో తనే అయినట్లు ఊహించుకొనేది. ఆ హీరోల్లా తన గుర్రాలు ఎక్కాలి. కార్లు స్పీడ్‌గా నడపాలి అని ఉబలాటపడేది.

వాళ్లు అద్దెకుండే లోగిట్లో మరో పోర్షన్లో అద్దెకున్న వారబ్బాయి రంగ ఆమెను ఆకర్షించాడు.

రంగ సైకిల్ మీద రకరకాల ఫీట్లు చేసేవాడు. చెరువు గట్టుమీద నుంచి సైకిలును స్పీడ్‌గా కిందికి దూకించేవాడు. పాడుబడ్డ చెర్లో యీతలు కొట్టేవాడు.

'రంగా' నాకు సైకిల్ నేర్పించవూ?

'నేర్పిస్తాను. కానీ సైకిల్ అద్దెకి తీసుకోటానికి డబ్బులు కావాలి గదా? ఊరుకో

సైకిల్ నేర్చుకోవాలన్నా కోరికతో యింట్లో దొంగనతం చేసింది.

గూట్లో డబ్బీలో పెట్టుకొన్న డబ్బులు కన్పించక తల్లిదండ్రులు వెత్కుకొంటుంటే మహా థ్రిల్‌గా వుండేదామెకి. క్రమంగా చిన్నచిన్న దొంగతనాలు చేయడం ఆమెకు అలవాటయింది.

రంగతో స్నేహం క్రమంగా పెరిగింది. ఆమె అతడిని సినిమాలకు తీసుకెళ్ళేది. తన చూచిన సినిమాల కథలన్నీ వొక్క సీన్ బీరుపోకుండా వర్ణించి చెప్పేది.

గౌరికి పదేళ్ళ వయసప్పడే రంగకి పది హేనేళ్ల వయస్సు.

రంగను హీరోగా తనని హీరోయిన్‌గా వూహించుకోసాగింది. 'రంగా. మనం ప్రేమాట ఆడుకుందామా?'

'నువ్వ ఏ ఆటంటే ఆ ఆటకు నేను 'సై' అంటాను'.

వాళ్లు రహస్యంగా సినిమా హీరో హీరోయిన్లలా పాటలు పాడుకొనేవారు. వొకరి వొళ్లో మరొకరు పడుకునేవారు. కౌగిలించుకొనేవారు.

'రంగా ఐలౌయు'

'గౌరీ. ఐటూ లౌయూ'

గౌరీ పెద్ద మనిషి అయ్యే సమయంలో రంగడి నాన్నకు ఆ ఊరి నుంచి బదిలీ అయింది. ఎక్కడికో వెళ్ళి పోయాడతను.

అప్పటికి గౌరికి వొకతమ్ముడూ ముగ్గురు చెల్లెళ్ళు తయారయ్యారు. ఆర్థికంగా ఆ కుటుంబం బాధల్లో పడింది.

దొంగతనం చేస్తున్న కూతుర్ని పట్టుకొని తండ్రి వొకసారి చితకబాదేదు.

అసలే రంగడు వెళ్లి పోయాక ఆమె కృంగిపోయింది. తండ్రి చేయి చేసుకోడంతో మరింత రోషంగా వచ్చింది.

అలాంటి స్థితిలో 'లలితక్క' ఆమెను ఆదుకొంది. లలతక్క ఎవరో ఏమిటో ఆమె పట్టించుకోలేదు. ఆమె సినిమాలు చూపిస్తానంది. అయితే ఫస్ట్ షో కాదు. సెకండ్ షో. బల్ల క్లాసు కాదు. నేల క్లాసు.

నిద్రపోతున్నట్టు నటించి దొంగతనంగా సినిమా కెళ్ళేది.

లలితక్క వల్ల సినిమా హాలు గేటు కీపర్లతో, సిగరెట్ కిళ్ళీలు అమ్మే బడ్డీ వాళ్ళతో, రిక్షా వాళ్ళతో పరిచయాలయ్యాయి. వాళ్లంత అందగత్తె అని పొగుడుతుంటే ఆకాశంలో పంచకళ్యాణి గుర్రం ఎక్కి వెళ్తున్నట్టు సంబరపడేది.

'యియ్యాల సిన్మాహొదిలేక మనం వోసాటికెళ్లాల' హో రోజు లలితక్క అంది

'ఎక్కడికి?'

'సెప్తాగా. సిన్మా హొదిలేక లెడీగా వుండు.

'రిక్షా ఎక్కించుకొని ఊరి చివరనున్న పాడు బడ్డ గుడికి తీసుకొచ్చింది. లలితక్క.

'రండి రండి. మీ కోసమే ఎదురు సూతున్నాం' వాళ్లనుహ్వానించాడు హాలు మేనేజర్.

అతనితోపాటు కిళ్ళీ కొట్టు వీరయ్య యింకా ఎవరో నలుగురు అప్పటికే బిరియానీ తింటున్నారు. మందు గ్లాసులు ఖాళీ చేస్తున్నారు.

లలితక్క ఆవురావురుమంటూ బిర్యానీ తింది. మందు తాగింది. ఆళ్లిచ్చిన డబ్బును బొడ్లో దోపుకొని వెళ్ళిపోయింది.

'పాపా నేనో కొత్త ఆట సెప్తాను. ఆడుకుందామా?'

సినిమాల్లో తాను అసహ్యించుకొనే సీను యివ్వడు రాబోతున్నదని గౌరి గ్రహించింది. వీరోచితంగా పోరాడి వోడిపోయింది.


## కోడలు పిల్లా - కొత్త సలహా




మురికి మటుమాయం  చేతులు మండవు  ఎక్కువ ఖర్చు లేదు

**బావి నీటితోకూడా ఉపయోగించవచ్చును.**




**త్రిపుల్ ఎక్స్ XXX**

సూపర్ పవర్ డిటర్జంట్ కేక్

డిస్ట్రిబ్యూటర్స్

**భారతీ సోప్ వర్క్స్**

ఇందిరాగాంధీ నగర్, 1వ లైను, (నల్లచెరువు) గుంటూరు-3.

ఫోన్ : 225833, 223154

సలహా పంపిన ఈ వారం కోడలు పిల్ల :

**N. కమల, నాగార్జున సాగరం - 508 203.**

ఇలాంటి సలహాలు ఏ కోడలుపిల్లయినా మా కంపెనీ ఎడ్రసుకు కార్డుమీద పూర్తి ఎడ్రసుతో పంపవలెను. నచ్చినవి ప్రచురిస్తాం.

ఆంధ్రప్రభ వీక్లీ మాజీ సంపాదకులు

## ప్రముఖ రచయిత వాకాటి పాండురంగారావు ఇంటర్వ్యూ వచ్చేవారం.



## హిందీలో 'ఆడాళ్లకు మాత్రమే'



కమల్‌హాసన్ సొంత చిత్రం ఆడాళ్ళకు మాత్రమే ఇప్పుడు హిందీలో తీస్తున్నాడు. ఇది కమల్ తొలి హిందీ చిత్రం. తెలుగులో నాజర్ వేసిన పాత్రను రణధీర్‌కపూర్ చేస్తున్నాడు. హీరా, శిల్పాశిరోద్కర్ ఇతర పాత్రలను పోషిస్తున్నారు.



## రవీనా కరాటే

మార్షల్ ఆర్ట్సులో మాస్టరైన బోయ్ ఫ్రెండ్ అక్షయ్ కుమార్ బాటలోనే రవీనా నడుస్తోంది. ఆమె ఈమధ్య ఓ సినిమా కోసం కరాటే నేర్చుకోవడం ప్రారంభించింది. సినిమా కోసమా, పరాయి ఆడాళ్ళకు లైనేసే అక్షయ్ పళ్ళు రాలగొట్టడానికా.

గురజాడవీథి శీర్షికలో ప్రముఖ కథా

రచయిత కాకాని చక్రపాణి

'ఆంధ్రజ్యోతి' కోసం ప్రత్యేకంగా

రాసిన కథ

## ''నిస్వార్థం''

వచ్చే సంచికలో

కన్నెగానే 'మానభంగం' ఆటకు బలి అయింది.

జరిగిందానికి తల్లిదండ్రులు తనని యింట్లోకి రానియ్యరనుకొంది గౌరి.

కానీ వాళ్ళు కూతుర్నివోదార్చారు. ఏం జరగనట్లే అనుకోమన్నారు. ఎలాగోలాగు పెళ్ళి చేసి అత్తవారింటికి పంపిస్తామన్నారు.

అప్పుడామెకు రంగడు గురుకొచ్చాడు. అతను తనని ప్రేమించాడు. పెళ్ళి చేసుకొంటాడు. కానీ...

స్వచ్ఛమైన తమ ప్రేమకు తన మలినాన్ని అంటించాలా?

ప్రేమికుడిని మోసం చేయాలా?

వెతికి వెతికి తల్లిదండ్రులామెకు రెండో సంబంధం వాడితో పెళ్ళి చేసేరు.

'నేను యీ పెళ్ళి చేసుకోను' ఆమె ప్రతిఘటించింది.

'ఏం?'

'వాడి వయసేమిటి? నా వయసేమిటి? రెండో పెళ్ళి వాడికా నన్ను కట్ట బెడ్తారు? అంతకన్నా...

'నిన్ను పెళ్ళి చేసుకోమంటే అతనేమన్నాడు తెల్సా?'

'ఏమన్నాడు'.

పది మంది చేతిలో నలిగిన మొగ్గ ఎప్పటికైనా పువ్వు అవుతుందా? అంత కన్నా వాడి పోయిన పువ్వు నా పెళ్ళాం కావడం నాకిష్టం అన్నాడు.'

పెళ్లయ్యాక గౌరికి తెలిసింది.

అతను తాగుతాడు. తాగినప్పుడు పెళ్లాన్ని కొట్టడం అతనికి సర్దా.

ఆ దెబ్బలు భరించలేక మొదటి భార్య పిల్లల్ని కూడా వదిలేసి లేచి పోయింది.

'నీతో బతకటం కంటే నిప్పులో దూకి చావడం.ం హాయి' అని చెప్పి భర్తను వదిలేసి పుట్టింటి కొచ్చింది.

భర్తతో పడ్డ బాధలు చెప్పుకొని ఏడ్చింది.

'కష్టాల్లో వున్న కూతుర్ని ఆదుకోవడం తల్లి తండ్రుల బాధ్యత అని మాకు తెల్సు. మాతో పాటు నీకింత తిండి పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. అయినా నీకు మా యింట్లో చోటు నివ్వం'

'ఎందుకని?'

'మా నోటితో చెప్పాలా? చిన్నప్పటి నుంచి నీది కుదురు లేని జీవితం. అందుకే నీ గతి యిలా అయింది. మాకింకా ముగ్గురు ఆడ పిల్లలున్నారు. చెడిపోయిన నీ కోసం వాళ్ల భవిష్యత్తును కూడా నాశనం చేయమంటావా? అలా కోరటం నీకు ధర్మమా? నువ్వే ఆలోచించు.

గౌరీ మాట్లాడలేదింక.

'నువ్వు మాకు పుట్టలేదనుకుంటాం. నువ్వు కూడా నీ తల్లిదండ్రులు చచ్చారనుకో'

ఆమె తనకున్న కొద్దిపాటి చదువుతో కష్టపడి ఏదో పని చేసి నిజాయితీగా బతుకుదామనుకొంది.

కానీ ఆమె అందం ఆమెకు శతృవయింది. గతం ఆమెకు వెన్నాడింది.

చివరికి 'చెడిపోయిన ఆడది' అన్న లేబిల్ మొహాన పడింది. అందికీ లోకువయిపోయింది. పెళ్ళి అన్న బంధం వొక్కటే తనని రక్షించగలదని తెల్సుకొంది.

ఒక అందగాడు ఆమె కథంతా తెల్సుకొని సంస్కర్తలా పోజుపెట్టి ఆమెను వలలో వేసుకున్నాడు. బెజవాడ తీసుకొచ్చి వేశ్యా గృహంలో అయిదు వేలకు అమ్మేసేడు.

'అమ్మాటానికి వాడెవడు? కొనటానికి నువ్వెరు? నేను ఆవునో, ఎద్దునో, గొర్రెనో, మేకనో అనుకొన్నారా' అంటూ ప్రతిఘటించి ఎముకలు విరిగిపోయేలా, నరాలు తెగిపోయేలా, చర్మం చీలిపోయేలా తన్నులు తింది. ఆకలి పెద్ద బాధలు రుచి చూచింది.

'అందగత్తెవి. పిట పిట లాడిపోతున్నావ్? కొత్తంత సదువు గూడా వున్నట్టుంది. కంపెనీలో కాంట్రాక్టుదారుగా సేరొద్దు. వాటాదారుగా సేరు' ఎవరో అమ్మాయి సలహా యిచ్చింది.

'అంటే?'

'వాటాదారునిగా నిన్ను సేర్చుకొంటే నువ్వు రోజుకి సంపాదించిందానిలో సగం యిత్తారు. అందులో మళ్ళీ వందకు పది రూపాయిలు పోలీసోల్లో కోసం జమ కట్టుకొంటుంది ఓనరమ్మ. నీకు కంపెనీ వుండడం ఏ రోజూ యిష్టం లేకపోతే ఆ రోజు ఎల్లిపోవచ్చు. కాంట్రాక్టు అయితే నువ్వు సంపాదించిదంతా ఓనరమ్మాపాలే. పాలీ సాలని బేటా రోజుకింతని యిత్తారు. వొక్క పూట తిండి పెడ్తారు.

'రెండో పూట''

'కడుపు నిండా తి ంటే నిద్రకాయొద్దు?' పైగా వ నకు పొగరెక్కదూ?'

వాటాదారుగా అయి ే వొప్పుకొంటా

నంది గౌరి.

'వాటాదారువా? సెడిపోయిన ఆడదానివి నువ్వు మర్చిపోయావా? పెద్ద మడిసి కాకముందే సెడిపోయిన దానివి. శెకండు హాండే, థర్డ్ హాండే సరకులకు యిలువేమంటుంది. మార్కెట్‌లో? నీకు అంతే. పెద్ద మడిసి కాంగానే ఫ్రెష్‌గా యిక్కడికొచ్చుంటే వాటాదారువయ్యేదానివి. ఎర్రిమొర్రి ఆలోచనలు సెయ్యమాకు. యివిగో కొత్త సీరెలు కట్టుకొని రెడీ కా. పో ఆ! యిక నుంచి నీ పేరు గౌరి కాదు. అనసూయ. ఎవరో తెల్సుగా?'

మూడో రోజూ ఓనరమ్మే అనసూయ మెళ్లో తాళి కట్టింది.

'పాసెంజర్లతో పెళ్ళయిందని సెప్తే! నీ ఆదాయం పెరుగుతుంది. పెళ్లైయిన పతివ్రతలంటే మగ ఎదవలకు మోజెక్కువ'

పది రోజుల్లో పదిహేను వందలు సంపాదించింది అనసూయ. నాలుగొందలేనని లెక్కలు చెప్పింది ఓనరమ్మ.

'కొత్త సీరెల కోసం నీకు అవ్వ పెట్టింది ఆరొందలు. నాలుగొందరు పోతే యిక నువ్వు కంపెనీకి రెండొందలు బాకీ'

కచ్చ! విటుల మీద, ఓనర్ల మీద, ఓనరమ్మల మీద, బ్రోకర్ల మీద.

వాళ్లనందరినీ పెంచి పోషిస్తున్న సమాజం మీద – పోలీసుల మీద!

కొన్నాళ్లకు విజయవాడ కంపెనీ ఓనరమ్మ అనసూయను రాజమండ్రిలో వో కంపెనీ ఓనరమ్మకు అమ్మేసింది. స్వయంగా ఆమెను వెంట బెట్టుకొని వెళ్ళి కొత్త కంపెనీలో దించి వచ్చింది. కొత్త వోనరమ్మ పాత ఓనరమ్మకు విందు భోజనం పెట్టి మర్యాద చేసింది.

'ఆమె ఎంతకి అమ్మింది? మీరెంతకు కొన్నారు?' కొత్త ఓనరమ్మను అడిగింది.

'అది యాపార యవ్వారాలు నీకెందుకే నం...' అంటూ కొత్త ఓనరమ్మ అనసూయ మీద పడి కొట్టింది. అనసూయ తిరగబడి ఆమెను కొట్టింది.

ఓనరొచ్చి కళ్ళు పెదిమలు, తోలు చిట్లేలా బెల్టుపెట్టి కొట్టేడు. సున్నిత అవయవాల మీద సూదులు గుచ్చేడు.స అయిదు రోజులు తిండి పెట్టలేదు. బిజినెస్సుకు తయారు కాకపోతే చంపేరు. గదిలోకి తీసుకెళ్ళి విటులు మొర్రి మొర్రి మాటల్తో, చేతలతో హింసించారు.

ఆ దెబ్బతో ఆమెలో కాస్తోకూస్తో మిగిలి వున్న ఆత్మగౌరవం, అహంకారం వ్యక్తిత్వం చచ్చాయి. రైడింగులలో పోలీసులు, కోర్టులఓ మధ్యవర్తి కోర్టు పక్షాలు ఆమెకు దేని మీద విశ్వాసం లేకుండా చేసేరు.

శరీరం యంత్రమయింది. మనసు బుద్ధి మత్తుగా నిద్రిపోయాయి.

మందలో మహాలక్ష్మిగా మారిపోయింది.

........................

........................

'నా జీవితం యిలా కావడానికి కారణం ఎవరు?' గౌరి వురఫ్ అనసూయ ప్రశ్నించుకొంది.

తల్లి, తండ్రి, భర్త, లలితక్క, రేప్ చేసిన నాయకులు, అందగాడు, ఓనర్లు, ఓనరమ్మలు, బ్రోకర్లు, పాసెంజర్లు, పోలీసులు, కోర్టులు...

వీళ్లందరి వెనుక ఆ బొమ్మ... ఆ బొమ్మ ఎవిరిది? తనదే!

వెర్రి... వ్యామోహం. అందర్నీ ధిక్కరించే అహంకారం.

మనిషికి మొదటి శత్రువు ఆ మనిషలో వుండే మరో మనిషి!

కామక్రోధ లోభమద మాత్సర్యాలకు పెంచుకొనే మనిషి

బలహీనతల్ని, లోపాలని తనతో పెట్టుకొని యితరులని నిందించి ఏం లాభం?

........................

........................

మర్నాడు పది గంటలకు వేశ్యలందర్నీ ఎఎస్సీ దగ్గర తీసుకెళ్ళారు.

'యీ వృత్తి నుంచి బయట పడ్డామని నిర్ణయించుకున్నా వారిని పక్కకొచ్చి నిలబడింది. ఎఎస్పీ అన్నాడు.

ఎవరూ కదల్లేదు. మాట్లాడలేదు.

'మా కెవ్వరికీ పోలీసుల మీదుగాని, యీ ప్రభుత్వ వ్యవస్థ పైన గానివిశ్వాసం లేదు. ఎందుకంటే వేశ్యా గృహాలు వారికి కామధేనువులు. అంచేత వాటికి బానిసలు. అయినా మీ మీద, నాకు నమ్మకం కలిగింది. వేశ్యా వాటికల్లో అనుభవాలు నాలో వ్యామోహాన్ని, కామాన్ని, ప్రేమను మానవత్వాన్నే చంపాయి. యీ ఊబి నుంచి పేకి లాగి మనికిగా బ్రతికే అశకాశాన్నివ్వండి చాలు'

'మిమ్మల్ని నేను అర్థం చేసుకోగలను సోదరీ. మీరు యంత్రాలు. స్విచ్ నొక్కితే కాని పని చెయ్యలేరు. మీ స్విచ్‌లు మీ చేతుల్లో లేవు. మరెవరి చేతుల్లో వున్నాయి. ఆ చేతుల్ని విరగొడ్తాను. మీ స్విచ్‌లకు మీ చేతుల్లోనే పెడ్తాను. నన్ను నమ్మండి. నన్ను కన్న నా తల్లిపైన ప్రమాణం చేసి చెవుతున్నారు.

యిప్పటికి చాలామంది గౌరి పక్క చేరారు.

'మీరంతా వంచితులు. కానీ విధి వంచితులు కూడా కొందరున్నారు. అటు చూడండి'.

అంగవైకల్యంతో పాటు అందవైకల్యం వున్న అష్ట వక్రాల గుంపు అది. అంతా పురుషులే.

వారి అవసరం మీకుందో లేదో నాకు తెలియదు. వారికి మాత్రం మీ అవసరం వుంది. వాళ్లు అవయవ హీనులు. అందహీనులే కాని కష్టపడి పని చేసి సంపాదించగల సమర్థులు. మీతోడు స్వీకరించడానికి వారు సిద్ధంగావున్నారు.. .

గౌరి అందరితోపాటు వాళ్లనందరినీ పరిశీలనగా చూచింది.

అందులో అతను.

కళ్లు రెండు లేవు. కాలొకటి లేదు. శరీరమంతా కాలిపోయి తెల్లగా పాము కుబుసుంలా వుంది.

'రంగా..' ఆమె అతడిని అమాంతం కౌగిలించుకొంది.

'గౌరిని రంగా. నిన్ను ప్రేమించిన గౌరిని. నీచేత ప్రేమించబడిన గౌరిని. పతితయ్యాను. రంగా నా జీవితం పాడుబడింది. కానీ నువ్వు...'

'నా మదం నన్ను పాతాళానికి అణగ దొక్కింది గౌరీ. రక్త మాంసాలున్న బొమ్మలా భావించి నీతో సర్దాగా ఆడుకున్నానే గాని నిన్నెప్పుడు నేనుప్రేమించలేదు...'

'పోనీ యిప్పుడు వేశ్యనైనా నన్ను ప్రేమించు రంగా. ఎందుకంటే యింకా యిప్పటికీ... ఐ లౌయూ'

'యిప్పుడు నిజంగా ఐటూ లౌయు గౌరీ'

అతడితోపాటు వెళ్ళి ఆమె ఎ.ఎస్.పికి నమస్కరించింది.

'సర్ రాత్రి వొక విటుడిని రక్షించమంటే నన్ను 'ఎండిపోయిన మామిడి టెంక'వని అన్నాడు.

యిప్పుడు మీ దయవల్లే నేను మామిడి పండునయ్యాను మళ్ళీ. మనిషిగా సేవా మాధుర్యాన్ని అందరికీ అందిస్తానింక ధన్యవాదాలు'

ఎఎస్పీ కళ్ళు ఆనందంతో చెమ్మగిల్లేయి.

అతని తల్లి గౌరిలాంటి వొక వేశ్య అని ఎవరికీ తెలియదు. ◆

